క్లుప్తంగా

చదరంగంతో మెదడుకు మేత



పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్

పాలకొల్లు అర్బన్: చదరంగం మెదడుకు మేతలా పని చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ అన్నారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రు మాంటిస్సోరి స్కూల్‌లో శుక్రవారం రోటరీ యూత్ సర్వీస్ క్రీడా పోటీల్లో భాగంగా చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మాజీ ఎమ్మెల్సీ అంగర ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు ప్రపంచ చాంపియన్ గుకేష్‌ను అదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ముత్యాల శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు రావాడ సతీష్, రోటరీ యూత్ సర్వీస్ డైరెక్టర్ మద్దాల వాసు, క్లబ్ కోశాధికారి పోతాబత్తుల సత్యనారాయణ, ఇమ్మిడి రాజేష్, భీమన్న, సలాది రామచంద్రరావు, ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆచంట ఎస్సైని అభినందించిన ఎస్పీ



ఎస్సై వెంకటరమణకు ప్రశంసా పత్రం అందిస్తున్న ఎస్పీ అద్నాన్ నయీమ్

పెనుగొండ: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డెడ్ బాడీ పార్శిల్ కేసును ఛేదించడంలో విశేష కృషి చేసిన ఆచంట ఎస్సై వెంకటరమణ అభినందనలు అందుకున్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ చేతుల మీదుగా ప్రశాంసా పత్రం, జ్ఞాపికలను అందుకున్నారు. సంచలనంగా మారిన డెడ్ బాడీ పార్శిల్ కేసు దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన టీంలో ఆచంట ఎస్సై వెంకటరమణకు స్థానం కల్పించారు. దీంతో మిగిలిన వారితో కలిపి దర్యాప్తు చేసి కేసును చాకచక్యంగా ఛేదించడంతో టీంను అభినందించారు.

స్వర్ణాంధ్రలో సోలార్ ఎనర్జీ డిజైన్‌పై వర్క్‌షాప్



డాక్టర్ సందీప్‌ను అభినందిస్తున్న స్వర్ణాంధ్ర కళాశాల యాజమాన్యం

నరసాపురం రూరల్: సూర్య కాంతి నుంచి విద్యుత్ తయారీ, తదితర విషయాలపై స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్లానింగ్ డీన్ డాక్టర్ వి.సందీప్ మాట్లాడుతూ సోలార్ ప్యానెల్స్, సోలార్ సెల్ డిజైన్, కంట్రోల్ పద్ధతులు, తదితర అంశాలపై అవగాహనను కల్పించారు. సాంప్రదాయేతర పద్ధతుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి ఎలా చేయగలమో వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ, కోశాధికారి కేవీ స్వామి, డైరెక్టర్ అద్దాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.గోపిచంద్, డాక్టర్ వలవల మధు, డాక్టర్ వెంకటేష్, లావణ్య, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం



కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాల మహానాడు నాయకులు

నరసాపురం రూరల్: షెడ్యూల్ కులాలను, షెడ్యూల్ తెగలను ఏబీసీడీలుగా విభజించడం రాజ్యాంగ విరుద్ధమని మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీ నుంచి ఏలూరు వచ్చిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రంజన్ మిశ్రాను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఇంజేటి జాన్ కెనడీ, కాకిలేటి ఆనందకుమార్, చిన్నం వెంకట్రావు, నల్లి జేవీఆర్, పాలమూరి వెంకటేశ్వరరావు, తోట నాగేశ్వరరావు, బుడితి సురేష్, హేన్లీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం అర్బన్: మండలంలోని రాయలం విద్యుత్ ఉపకేంద్ర పరిధిలో విద్యుత్ వైర్లపై చెట్లు, కొమ్మలు తొలగించుట, క్రొత్త బ్రేకర్ ఏర్పాటు నిమిత్తం శనివారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు.

ప్రజలపై 'కూటమి' పెనుభారం

- కదం తొక్కిన వైఎస్సార్‌సీపీ నాయకులు
- పెంచినచార్జీలు వెంటనే తగ్గించాలి
- పట్టణంలో భారీ నిరసన ర్యాలీ
- విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నా



నరసాపురం: ఈఈ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు



పాలకొల్లు అర్బన్: పోరుబాట ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి

నరసాపురం: తాము అధికారంలోకి వస్తే పైసా కరెంట్ చార్జీలు పెంచమని చెప్పిన కూటమి సర్కార్ దొడ్డి దారిన విద్యుత్ చార్జీలు పెంచడంపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు మండిపడ్డాయి. నరసాపురంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోన చేపట్టారు. విద్యుత్‌చార్జీల పెంపుకు నిరసనగా పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎలక్ట్రికల్ ఈఈ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఈఈ మధుకుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. విద్యుత్ చార్జీలు తగ్గించే వరకూ ప్రజల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని ముదునూరి హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న, వైఎస్సార్ సీపీ నాయకులు పీడీ రాజు, తిరుమాని నాగరాజు, కామన బుజ్జి, ఉంగరాల రమేష్, చాగంటి సత్యనారాయణ, వైకేఎస్, పప్పుల రామారావు, పాలా రాంబాబు, కడలి రాంబాబు, బంద పూర్ణచంద్రరావు, ముసూడి రత్నం, సిర్రా కాంతమ్మ, అడిదల శరత్, సఖినేటిపల్లి సురేష్, బర్రి జయరాజు, మల్లాడి బుజ్జి, వంగా శ్రీకాంత్‌కన్నా, బొక్కా రాధాకృష్ణ, గుబ్బల రాధాకృష్ణ, కొల్లాబత్తుల రవికుమార్, కర్రి ఏసుబాబు, పులపర్తి ప్రతాప్, దొంగ మురళి కృష్ణ, చల్లా సత్యనారాయణ, తెన్నేటి గిరి, తదితరులు నాయకత్వం వహించారు.

పోరుబాటతో నిరసన గళం

పెనుగొండ: పేద ప్రజలపై విద్యుత్ భారం మోపిన కూటమి ప్రభుత్వ వైఖరికి వైఎస్సార్‌సీపీ నాయకులు పోరుబాటతో నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం తూర్పుపాలెంలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పిలుపు మేరకు నియోజకవర్గం నలుమూలల నుంచి కార్యకర్తలు తరలి వచ్చి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పించి, ర్యాలీగా ఆచంట విద్యుత్ సబ్‌స్టేషన్‌కు చేరుకుని ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, పోడూరు, పెనుమంట్ర, జెడ్పీటీసీలు గుంటూరి పెద్దిరాజు, కర్రి గౌరీ సుభాషిణీ వేణుబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, పాలపర్తి సుబ్రహ్మణ్యం, సుంకర సీతారామ్, గుబ్బల ఉషారాణి వీర బ్రహ్మం, దంపనబోయిన బాబూరావు, కర్రి రామలింగేశ్వరరెడ్డి, దిద్దే శ్రీను, నల్లిమిల్లి వేణు ప్రతాపరెడ్డి, గూడూరి దేవేంద్రుడు, జక్కంశెట్టి చంటి, జక్కంశెట్టి శ్రీరాములు, బుర్రా రవికుమార్, కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, పోతుమూడి రామచంద్రరావు,ఎ పెచ్చెట్టి సత్యనారాయణ, తేతలి సుధీర్ రెడ్డి, పలివెల శ్రీను, కొవ్వూరి చిన్న, చింతపల్లి గురుప్రసాద్, దుర్గా ప్రసాద్, కోట వెంకటేశ్వరరావు, పులిదిండి వెంకటేశ్వరరావు, సాగర్, కాసాని శ్రీను, రుద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి



పెనుమంట్ర: ఆచంటలో ధర్నా చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పాలకొల్లు అర్బన్: కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ ఛార్జీల సర్దుబాటు పేరుతో పెనుభారం మోపిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడాల గోపి ఆధ్వర్యంలో పాలకొల్లులో విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని పోరుబాట ర్యాలీ నిర్వహించారు. యాళ్లవానిగరువులో ఏడీఈ కార్యాలయం వద్ద యూడీసీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం గుడాల గోపి విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రజలను మోసగించడంలో దిట్టన్నారు. జెడ్పీటీసీలు గుంటూరు పెద్దిరాజు, నడపన గోవిందరాజుల నాయుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు యడ్ల తాతాజీ, గుణ్ణం నాగబాబు, చెల్లెం ఆనందప్రకాష్, చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ, రావూరి బుజ్జి, పాలంకి శ్రీనివాసరావు, ఉచ్చుల స్టాలిన్, మద్దా చంద్రకళ, పైలా రాజేశ్వరి, బోనం బులివెంకన్న, బొంతు కర్నారెడ్డి, చందక సత్తిబాబు, విప్పర్తి ప్రభాకరరావు, పెదపాటి పెద్దిరాజు, కోరాడ శ్రీనివాసరావు, జోగి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బూటకపు వాగ్దానాలతో చంద్రబాబు గద్దెనెక్కారు

పెనుమంట్ర: బూటకపు వాగ్దానాలతో ప్రజలను మభ్య పెట్టి గద్దెనెక్కిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని మండల వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, జిల్లా ఉపాధ్యక్షుడు కర్రి రామలింగేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూడూరు దేవేంద్రుడు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ఆచంట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కొవ్వూరు వేణుమాధవ్ రెడ్డి, వాసంశెట్టి కిరణ్, వీధి అనిత ప్రవీణ్, ముదునూరు నాగరాజు, కర్రి వేణుబాబు, తేతలి సుధీర్‌రెడ్డి, కొవ్వూరు చిన్నారెడ్డి, కర్రి సురేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తుందుర్రు ఉద్యమకారులపై రెండు కేసుల కొట్టివేత

నరసాపురం: తుందుర్రు మెగా ఆక్వా ఫుడ్‌పార్కు ఉద్యమంలో 2017 ,2018 సంవత్సరాల్లో 12 మంది సీపీఎం నేతలు, స్థానిక ఉద్యమకారులపై నమోదైన రెండు కేసులను కొట్టి వేస్తూ శుక్రవారం నరసాపురం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.శ్రీనివాస్ తీర్పు చెప్పారు. 2014–19 మధ్య టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో తుందుర్రులో మెగా ఆక్వా ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ సాగిన ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు, స్థానిక ఉద్యమకారులపై పలు కేసులు నమోదయ్యాయి. అనుమతి లేకుండా ఫ్యాక్టరీ వద్ద ఆందోళన చేశారని, ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఇలా పలు అభియోగాలపై కేసులు నమోదు చేసి జైళ్లల్లో పెట్టారు. రెండు కేసుల్లో సరైన ఆధారాలు లేకపోవడంతో సీపీఎం రాష్ట్ర నేత, మాజీ ఎంపీ మధు, బి.బలరామ్, కవురు పెద్దిరాజు, ఆరేటి సత్యవతి, ఆరేటి వాసు, ముచ్చర్ల త్రిమూర్తులు, తదితరులు 12 మందిపై నమోదైన రెండు కేసులను కోర్టు కొట్టేసింది. ఈ ఉద్యమానికి సంబంధించి మరో రెండు కేసులు కోర్టు విచారణలో ఉన్నాయి.

గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన



బాలికలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: యునైటెడ్ కాపు వనిత సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జీవీఎస్‌వీఆర్‌ఎం, జీవీటీవీఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆడపిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని వనిత క్లబ్ హెల్త్ చైర్మన్ డాక్టర్ కావలి మౌని సూచించారు. క్లబ్ రీజనల్ చైర్‌పర్సన్ మంగిన అరుణ, యామన విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్ సేవలు ఎనలేనివి



నరసాపురం: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాదరాజు



పాలకొల్లు అర్బన్: మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నేతలు

నరసాపురం: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. ముందుగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ దేశానికి పదేళ్ల ప్రధానిగా పని చేసిన మన్మోహన్ సింగ్ చారిత్రాత్మక నిర్ణయాలతో దేశ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. రిజర్వ్ బ్యాంకు గవర్నర్ నుంచి ప్రధాని దాకా అనేక పదవులు చేపట్టిన ఆయన దేశంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలు అమలు చేశారని చెప్పారు. దేశంలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మన్మోహన్‌కు ఘన నివాళి

పెనుగొండ: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పాల్గొని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి సమావేశాన్ని ప్రారంభించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక వేత్తగా అమలు చేసిన సంస్కరణలే నేడు దేశానికి అండగా నిలిచాయన్నారు. సమావేశంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ పోడూరి గోవర్ధన, వైస్ ఎంపీపీలు పాలపర్తి సుబ్రహ్మణ్యం, తోలేటి శ్రీను, ఎంపీడీవో టీఎస్ఎన్ సూర్యనారాయణ మూర్తి, తహసీల్దారు జి.అనిత కుమారి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్

పాలకొల్లు అర్బన్: ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశ అభివృద్ధికి దోహదపడిన గొప్ప ఆర్థిక వేత్త మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు. పాలకొల్లు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు యడ్ల తాతాజీ, చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ, ఎంపీటీసీ దేగల సూర్యప్రభ, తదితరులు పాల్గొన్నారు.

సంతాప దినాల్లో మంత్రి నిమ్మల శంకుస్థాపనలు



పెదమామిడిపల్లిలో అభివృద్ధి పనుల శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నిమ్మల

పాలకొల్లు అర్బన్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. అయితే పాలకొల్లు మండలంలోని మంత్రి నిమ్మల రామానాయుడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం చర్చనీయాంశమైంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంతాప దినాలను సైతం పట్టించుకోకుండా బీజేపీ నాయకులు సైతం ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి వెంట పాల్గొనడం చర్చకు దారి తీసింది. సంతాప దినాల్లో ఏ విధమైన అభివృద్ధి పనులు చేయకూడదనే విషయం మంత్రి నిమ్మలకు తెలియదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పెదమామిడిపల్లిలో కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకంలో మంజూరు చేసిన పనులకు, ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో సీసీ రోడ్ల నిమిత్తం, దిగమర్రులో సీసీ రోడ్లు, కొత్తపేటలో సీసీ రోడ్లు, డ్రైయిన్, జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు.

చివరి నిమిషంలో శంకు స్థాపనలు నిలుపుదల

పెదమామిడిపల్లి, దిగమర్రు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు మంత్రి నిమ్మల పూర్తి చేశారు. కొత్తపేటలో పనులకు శంకు స్థాపనలు చేస్తున్న క్రమంలో సంతాప దినాలు పాటించాలని ప్రభుత్వం నుంచి సర్కులర్ రావడంతో మంత్రి నిమ్మల శంకు స్థాపనలు చేయకుండా వెళ్లిపోయారు. అయితే స్థానిక ప్రజా ప్రతినిధులు మంత్రి నిమ్మల నిలుపుదల చేసిన కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, బీజేపీ నేత ఉన్నమట్ల కబర్ధి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పరిశీలన

పెనుగొండ: పల్లె పండుగలో భాగంగా వడలిలో నిర్మించిన రహదారులను శుక్రవారం ఉదయం ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పరిశీలించారు. అనంతరం వడలి పంచాయతీ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానిక తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు జి.అనితకుమారి, ఎంపీడీవో సూర్యనారాయణ మూర్తి, అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి



ముత్యాలపల్లిలో వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ రాజకిశోర్

మొగల్తూరు: గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.రాజకిశోర్ సూచించారు. మండలంలోని ముత్యాలపల్లి, కొత్తోట గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వినతులను స్వీకరించారు. సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ముత్యాలపల్లిలో 35 మంది రైతులు, ఐదు వినతులు, కొత్తోట గ్రామంలో 31 మంది రైతులు 16 వినతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అడ్డాల సూరిబాబు, పదవల సత్యనారాయణ, మండల సర్వేయర్ ధన్‌రాజ్, ఆర్ఐ నిరంజన్, దేవదాయ శాఖ ఈవో శ్రీనివాస రెడ్డి, శ్రీనివాసరావు, వీఆర్వోలు ఏడుకొండలు, శామ్యూల్ రాజు, నాయకులు కర్రి వీరాస్వామి, కొల్లాటి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు రెండు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

మండలంలోని కాళీపట్నం తూర్పు, పడమర గ్రామాల్లో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కె.రాజకిశోర్ శుక్రవారం తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు సదస్సులు నిర్వహిస్తామన్నారు.

కాలుష్యపు కోరల్లో పంట కాలువలు



చెత్తతో నిండిపోయిన దిగమర్రు ఛానెల్



పట్టణంలోని వెలమగూడెంలో పంట కాలువ దుస్థితి

వ్యర్థాలన్నీ పంట కాలువల్లోనే

- స్నానాలు చేయడానికి భక్తుల ఇబ్బందులు
- కొరవడిన పర్యవేక్షణ
- నీటి సంఘాలు బాధ్యత తీసుకోవాలి

పాలకొల్లు అర్బన్: పంట కాలువలు కలుషితమవుతున్నాయి. పూజలో వినియోగించిన పుష్పాల నుంచి కోడి వ్యర్థాలు, లేగదూడల మృత కళేబరాలు పంట కాలువలోకి విసిరేస్తున్నారు. దీంతో పంట చేలకు వాడుకునే సాగు నీరు, తాగు నీరు కలుషితమవుతోంది. విజ్జేశ్వరం నుంచి మొగల్తూరు వరకు ప్రవహించే ప్రధాన పంట కాలువ పూర్తిగా కలుషితమవుతుంది. సుమారు 12 మండలాల్లోని 300 గ్రామాల ప్రజలు కలుషిత జలాలను ఆహార ఉత్పత్తుల ద్వారా, తాగునీటి ద్వారా సేవించి అనారోగ్యం పాలవుతున్నారు.

పంట కాలువల్లోకి రొయ్యల చెరువుల నీరు

పంట కాలువలను అనుకుని ఉన్న చిన్న చిన్న కాలువల పక్కన రొయ్యల చెరువులను తవ్వి రైతులు ఆక్వా సాగు చేస్తున్నారు. ఆక్వా చెరువులు పట్టుబడి సమయంలో రసాయనాలు వాడిన నీటిని పంట కాలువల్లోకి వదిలేస్తున్నారు. దీని వలన పంట నీరు కలుషితమవుతోంది.

రాపాక ఛానెల్ సైతం

విజ్జేశ్వరం నుంచి ప్రవహించే ప్రధాన పంట కాలువ నుంచి రాపాక గ్రామం వద్ద విలీనమై పెనుమంట్ర, ఇరగవరం, పోడూరు, పాలకొల్లు మండలాల్లో ప్రవహించి తిల్లపూడి వద్ద గొంతేరు డ్రెయిన్‌లో కలుస్తుంది. ఈ కాలువ సైతం ఆక్రమణలకు గురవుతోంది. అంతే కాకుండా ఈ కాలువను ఆనుకుని రొయ్యల చెరువులు తవ్వడం వలన కలుషిత నీరు రాపాక ఛానెల్‌లోకి వదిలేస్తున్నారు.

అధ్వానంగా దిగమర్రు పంట కాలువ

పాలకొల్లు చిన్న కారుల స్టాండ్ నుంచి చిట్టవరం వరకు ప్రవహిస్తున్న దిగమర్రు ఛానెల్ పూర్తిగా కలుషితమవుతోంది. వెలమగూడెంలో కోడి మాంసం వ్యర్థాలు నేరుగా పంట కాలువలోకి వదిలేస్తున్నారు. అలాగే పట్టణ పరిధిలో ఉన్న వెలమగూడెం ఇంటి మరుగుదొడ్డి పైపులు నేరుగా పంట కాలువలోకి పెట్టేశారు. దీంతో వరిధనం, కొంతేరు, కాజ, పెదమామిడిపల్లి, దిగమర్రు, కొత్తపేట గ్రామాల్లోని మంచినీటి చెరువుల్లోకి ఈ కలుషిత నీరు చేరుతోంది.

నీటి సంఘాలు బాధ్యత వహించాలి

ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నీటి సంఘాలు నిరంతరం పంట కాలువలను పర్యవేక్షించి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి. లాకు లస్కర్లను బీట్లు వేసి పంట నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాలుష్య నివారణ కమిటీలు వేయాలి



పంట కాలువ నీరు కలుషితం అవుతోంది. ప్రతీ గ్రామంలోని యువజనులతో కాలుష్య నివారణ కమిటీ వేసి నిత్యం పంట కాలువ వెంబడి పహరా కాయాలి. లేకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు తీవ్రమైన రోగాలతో బాధపడే ప్రమాదం ఉంది. దీనిపై అధికారులు తక్షణం చర్య తీసుకోవా

–దేవరపు సత్తిబాబు, పాలకొల్లు

భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి



భవానీ మాల వేసుకున్నాను. ప్రతి రోజూ పంట కాలువలో స్నానం చేసి అమ్మవారికి పూజ చేస్తున్నాను. అయితే తెల్లవారు జామున పంట కాలువ రేవులో స్నానం చేసే సమయంలో కోడి పేగులు మూటలు ప్రత్యక్షమవుతున్నాయి. దీంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి.

–ఉల్లూరి నరేష్, భవానీమాల భక్తుడు

చర్మవ్యాధులు వచ్చే ప్రమాదం



కార్తీకమాసం నుంచి ధనుర్మాసం వరకు భక్తులు అయ్యప్ప మాల, దత్తాత్రేయ మాల, శివమాల, గోవింద మాలలు ధరిస్తారు. పంట కాలువలో స్నానం చేసి పూజలు చేస్తారు. కలుషితమైన పంట కాలువ నీటిలో స్నానం చేయడం వలన చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.

–ఈలి ఏసు, భవానీమాల భక్తుడు

వైఎస్సార్‌సీపీ రథసారథులు వీరే



బాబూరావు



బాజీరెడ్డి



చంటి



రామలింగేశ్వర్ రెడ్డి



సత్తి వెంకటరెడ్డి

పెనుగొండ: వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీలో ఆచంట, పెనుగొండ మండలాలకు సముచిత స్థానం కల్పించారు. దీంతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. వైఎస్సార్‌సీపీ జిల్లా జనరల్ సెక్రటరీగా దంపనబోయిన బాబూరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దిద్దే శ్రీను, సెక్రటరీ యాక్టివిటీలుగా గొల్లపల్లి బాలకృష్ణ, సుంకర నాగబాబులు, పెనుగొండ మండల కన్వీనరుగా నల్లిమిల్లి వేణు ప్రతాపరెడ్డి (బాజీ రెడ్డి), ఆచంట మండల కన్వీనరుగా జక్కంశెట్టి చంటిలను ప్రకటించారు. ఇప్పటికే రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా చిన్నం రామిరెడ్డి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడిగా అందే నాగ బసవన్నలను నియమించారు.

పెనుమంట్ర: వైఎస్సార్‌సీపీలో పెనుమంట్ర మండలానికి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులకు స్థానం లభించింది. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కమిటీ నుంచి ఆదేశాలు అందాయి. నత్తా రామేశ్వరం గ్రామానికి చెందిన కర్రి రామలింగేశ్వర్‌రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగానూ, నెగ్గిపూడికి చెందిన సత్తి వెంకటరెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు జాబ్ మేళా

ఆకివీడు: మండలంలోని దుంపగడపలో వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ లిమిటెడ్, ముతూట్ మైక్రో ఫైనాన్స్ కంపెనీల్లో పలు పోస్టుల భర్తీ చేపడుతున్నారన్నారు. 18–35 సంవత్సరాల వయస్సు ఉండి, అభ్యర్థులు బయోడేటాను అర్హతల ధ్రువ పత్రాలను తీసుకురావాలన్నారు.